


దారి మధ్యలో అంత వాన వస్తుందని మేము కలలోకూడా అనుకోలేదు. ఇంకో గంట వరకు వాన రాకపోయి వుంటే హాయిగా విశాఖపట్నం చేరిపోయే వాళ్ళం. రోడ్డుమీద కారు ఎగిరిపోతుందేమోనన్నంత తీవ్రంగా వీస్తోంది గాలి. అయినా మొండిగా కొంత పు కారు పోనిచ్చేం. కారు ముందున్న అద్దాలు కరిగిపోతున్న మంచు పలకల్లా ఉన్నాయి. కారు లైట్లు వెల్తురులో వర్షపు చినుకులు వెండి మేకుల్లా ఉన్నాయి.

ఒకచోట కారు ఆపక తప్పిందికాదు ముందు ఆగివున్న లారీలూ, బస్సులూ చూసి. ఆ లారీలకు ముందు రోడ్డుకి అడ్డంగా పెద్దచెట్టు పడిపోయిందట. అంచేత ముందుకి వెళ్ళలేం. కారు దిగినా అద్దాలు దించినా కరడు గట్టిపోవడం తథ్యం. అంచేత కొంతసేపు కారులోనే గడిపేం. మరి కొంతసేపటికి వర్షం తగ్గింది కాని గాలి హెచ్చిపోయింది. రోడ్ల పక్కనున్న చెట్లని మొదళ్ళ దగ్గర్నుంచి గిరగిరా తిప్పేస్తోంది. గాలికి రాలిపోయిన ఆకులు రోడ్డుని కప్పేసేయి. కారుని వదిలేస్తే గాలికి ఎగిరిపోతుందేమో నన్నంత బలంగా వీస్తోంది గాలి. కాని కారులో కూర్చుంటే ఏ చెట్లో మీద పడి చచ్చిపోతామని భయం. అయినా మొండిగానే కూర్చున్నాం భగవంతుణ్ని తల్చుకుంటూ. ఇంతలో మా వెనక 50 గజాల దూరంలో ఒక చెట్టు దభీమని పడిపోయింది. ఇంక కారులో కూర్చొని వుండడం అసంభవం కేవలం తెలివి తక్కువ. కాని ఎక్కడికి వెళ్ళడం? ఎక్కడికైనా సరే. పక్కనున్న పొలాల్లోకి పోతే పాములూ, కప్పలూ ఉండొచ్చుగాని చెట్లు పడి నడుములు విరగవు. అంచేత కారు దిగక తప్పలేదు. దిగేం, దిగేక కనిపించింది వందగజాలలో ఒక పాకలాంటిది. పెద్ద పెద్ద చెట్లు కూడా ఆగని ఆ గాలికి ఆ పాక ఎలా ఆగి నిలబడివుందో ఆశ్చర్యమే!

పాకలో ఉన్న గేస్ లైటు వెల్తురును బట్టి అందులో ఎవరో ఒకరు వుండక పోరు. వాళ్ళు ఎంత చెడ్డ వాళ్ళయినా పొలాల్లో పాములపాటి చెయ్యకపోరు. తెగించి వర్షంలో తడుస్తూ, చీకట్లో తడుముకుంటూ ఆ పాక చేరుకున్నాము. చేరుకున్నాక తెలిసింది అది కాఫీహోటలని. మేము వెళ్ళడం చూసిన కొంతమంది లారీలవాళ్ళు కూడా వచ్చేరు. మరి కొంతమంది అప్పటికే అక్కడ ఉన్నారు. రమారమీ అంతమందీ ఒక్కలాగే తడిసిపోయేం.

ఆ హోటల్లో పొట్టి రాటలకి బిగించిన బల్లలు బెంచీలుగా పనిచేస్తున్నాయి. వాటి ముందు రాతి పలకల టేబిల్సు ఉన్నాయి. చుట్టూ ఉన్న తడకలకి సినీమా పోస్టర్లు అంటించి ఉన్నాయి. ఒక మూలగా పొయ్యి పక్కన మూడు

కుక్కలు ముడుచుకొని పడుకున్నాయి. ఒక కర్ర బీరువాలో పకోడీల, జంతికలూ వగైరా నిలవవుండే టిఫిన్లు ఉన్నాయి. పొయ్యిదగ్గర క్లీనరు కుర్రాడు కూర్చున్నాడు. ఉన్న ఒక్క కుర్చీలోనూ ప్రొప్రయిటరు కూర్చున్నాడు. అతను కూర్చుంటే ప్రొప్రయిటరు నిల్చుంటే సర్వర్! అతని పక్కనున్న టేబిలుమీదున్న గేస్ లైటు వెలుగుతోం దనడంకంటె మండుతున్నది అనడం నిజం. మాతో వచ్చిన లారీలవాళ్ళు ఒక సారి చూస్తే మళ్ళీ చూడాలనిపిస్తుంది. అతని జుత్తు సగం నెరిసినా పట్టంగా ఉంది. అతను గళ్ళలుంగీ కాకీలాల్చీ తొడుక్కున్నాడు. ఆ బెంచిమీద కూర్చున్నవాళ్ళంతా కాకీ బట్టల్లోనే ఉన్నారు. అందులో ఒకడు బాగా కుర్రాడు. బహుశా లారీ క్లీనరు అయి వుంటాడు. ప్రొప్రయిటరు వాళ్ళబల్ల దగ్గరకి వెళ్ళేడు ఏం కావాలంటూ.

''సలి సలి'' సణిగేడుక్లీనరుకుర్రాడు'

''మళ్ళీ గనక సలి అన్నావంటే సంపేస్తాను, లంజికొడకా. ఇక్కడెవడూ ముండని కావలించుకొని లేడు. సలి నీకొక్కడికే కాదు. నోరు మూసుకొని బిల్లకుండు'' అని ఆ కుర్రాడ్ని నాలుగు తిట్టి'' నువ్వు మావోడి మాటలు యినకు. ఈడికి ఎండెక్కితే నాహం పొద్దు గూకుతే సలి. ఇలాంటి కుక్క పిల్ల లంజికొడుకు లెక్కడ దొరుకుతారో మా ప్రొప్రయిటరు తల్లికి. ఇంత ఏటి స్టావ్? ఎడిగా ఏటుంది?'' ప్రొప్రయిటరు వేపు తిరిగి అన్నాడు గళ్ళలుంగీ వాడు.

''తెరువడ...''

''అంటే ఏటి మజ్జిగ పులుసు నా?''

''జంతిగ. పగోడా,బజ్జీ...'' దాన్ని అరవయాసతో మాటాడుతున్నాడు ప్రొప్రయిటరు.

''నువ్వెంత పగోడా అన్నా నువ్వు అరవోడివనుకోంగాని, నాకు జంతిక లట్రా. మావోళ్ళకేటి కావాలో సూడు''

వాళ్ళు ఆర్డరిచ్చినవన్నీ తెచ్చేడు ప్రొప్రయిటరు.

గళ్ళలుంగీవాడు ఒక జంతిక కొరికి ''హబ్బా'' అని చెంప చేత్తో పట్టుకొని ఒక్క క్షణం పోయేక ''సూడు ప్రొప్రయిటరు బాబూ! ఇయ్యి పోట్లం కట్టియ్యి ఇంటికట్టికెళ్ళి పిల్లలకిస్తే దొర్లించుకుంటారు సెకాల్లాగ. ఇంతకీ నీ తప్పేటుందిలే. ఈరేత్తిరి యింత వరసంలో ఇన్ని టిఫిన్లున్నాయంటే, యీ వోరాని నీనుకొవడం మాదే తప్పు. ఆ పకోడీ లట్రా. అయెల్లా తగలడ్డాయో సూద్దాం సూడ్డానికి తుపాకీ గుళ్ళలా ఉన్నాయి. గవర్నమెంటోల్లకి అమ్మినా వాటిని మన గవర్నమెంటు ఎప్పుడూ యుద్ధాని కెల్లదు గాబట్టి అయ్యిపేలీదీ, పేలన్దీ నువ్వు సచ్చేలోపుగా తెల్దు,''

ప్రొప్రయిటరు అతని మాటలకి నొచ్చుకోలేదు. అతను పకోడీలు పట్టుకొచ్చి యిచ్చేడు. గళ్ళలుంగీవాడు ఒక పకోడీ రుచి చూసి'' ఇయి కొంత నయం లంకలో ఇబీషణుల్లా. మా అంద రికీ ''కేపే''లట్లుకూరా. అడుగో, ఆ కొసోడుకి మాత్తరం తే! ఆడు సిన్నప్పుడు దొరలకాడ జోళ్ళు తుడిసీనోడట అంచేత ఆడు ''టీ'' తప్ప ''కాఫీ'' తాగడు'' అన్నాడు,

ప్రొప్రయిటరు 'కాఫీ'లు 'టీ' తెచ్చి వాళ్ళ బల్లమీద పెట్టి తన కుర్చీ దగ్గరకు వెళ్ళిపోయేడు. ప్లేట్లు తీసుకోవడానికి వాళ్ళ బల్లమీద పెట్టి తన కుర్చీ దగ్గరకు వెళ్ళేడు పొయ్యిదగ్గరున్న క్లీనరు.

అప్పుడే కాఫీ రుచి చూసిన లుంగీ వాడు ''మీ ప్రొప్రయిటరు ఏటేస్తాడ్రా డికాక్షన్లో? కాఫీగింజలా! సింతపిక్కలా! ఏదైతేనేల్లే ఏడిగుంది అంతే సాలు.'' ఇంత సీకట్లో దొరసానైతేనేటి? వొమ్మర సానైతేనేటి? ఆడదైతే సాలన్నాట్ట ఎనకటికెవడో.'' అనికాఫీ పూర్తిచేసి ''బీడీ ముక్కుందాగురూ'' అడిగేడు పక్కవాడిని.

''లేదు గురూ'' అన్నాడు పక్కనున్న గురుడు.

''ఏటి, నీసేత బీడీ ముక్కలు మాని పించేసి బెంజి లారీ కొనేద్దామనుకుంటున్నాదేటి నీ పెళ్ళం! బీడీ మానేస్తే దవడల్ళు పీకేగాని బేడా పరక మిగల్దు. నీ మాటాయమ్మ ఎలాగా యినదు గాని నేను సెప్తాలే''

''అచ్చే మానీలేదు గురూ'' ఎపాలజెటిక్ గా అన్నాడు పక్కవాడు.

వాళ్ళలో ఒకడు బీడీలకట్ట బల్లమీద పడేశాడు. అందరూ బీడీలు అంటించేరు.

''ఇంత స...చెమించు గురూ'' అన్నాడు లారీ క్లీనరు.

అన్నంపెట్టడానికి అమ్ముండగా పెళ్ళాం దేనికీ అనే వయసురా నీది. నీకే అంత సరైతే మా మాటేటి? సలికి ఎవికలు సుట్టుకుపోతున్నాయి. నిన్ననగా బయలెల్లినాం. ఎప్పుడు జేరుతామో కొంపకీలోగా ఏ ఆఫీసరు కారో మన లారీకి గీసుకుంటే ఇంటికెళ్ళేది వొచ్చేవోరమే. ఏం బతుకుల్రా మనయి, సీ,సీ. వట్టి కుక్కబతుకులు!'' అన్నాడు గళ్ళలుంగీవాడు.

''మనం ఇలా సలికి సస్తూ ఉంటే మందు కొట్టిసి కులుకుతూ ఉంటాది మన ప్రొప్రయిట్రు ముండ.''

''మనకే ఆ ముండ కున్నంత డబ్బుంటే!'' వాళ్ళలో ఒకడన్నాడు.

''నీకు తెల్దురా బాబూ. డబ్బుంటే ఉండే కష్టాలు. మనకేటీ హాయిగా రాజాలాగ ఉంటే తింటాం. నేకపోతే కడుపులో కాళ్ళెట్టుకు తొంగుంటాం, మనం పడుకోడానికి పంకావొద్దు పడ పొద్దు, మన్లాగ డబ్బునోడిని తొంగో మనుసూద్దాం. ఆరు పెళ్ళాన్నట్టుకు

తోంగుంటాడనుకున్నేవ్. ఇనప్పెట్టెని పట్టుకొని తొంగుంటాడు. ఇప్పుడు నీకే డబ్బుందనుకో ఇలాగుండగలవా? నీ పంటలు కొట్టుకు పోనాయో ఏటో నీ తోటలు పడిపోనాయో ఏటో మేడ కూలి పడిపోనాదో ఏటో నీ పెళ్ళాం లేచి పోతాదో ఏటో ఇలాంటి ఆలోచనలతో కుళ్ళిపోతావ్. ఇక మనకంటావా? మన కొంపలు పడిపోతే మూడ్డప్పలుతో మళ్ళీ లేపేవచ్చు. మన పెళ్ళాలు ఎవురికీ అక్కర్లేదు. నువ్వు లచ్చ చెప్పు. ఎయ్యి చెప్పు. మన బతుకులే హాయి."

"నువ్వు ఎంత చెప్పినా డబ్బున్నోడి మజా మనకెలా గొస్తాది?" ఒకడు అమాయకంగా అడిగేడు.



"డబ్బులేకపోతే బాధలు నీకు తెలుగాని ఉంటే ఉన్న బాధ నీకు తెలు. నీకు లచ్చ ఉంటే రెండో లచ్చ ఎలాగ సేసుకోవడమా అన్నదో బాధ ఐపోద్ది నీకు బూమి ఉంటే పక్క పంతులు పొలం ఎలా కలిపేసుకోవడమా అన్న బాధ. నీకు వ్యాపారం ఉంటే దొంగ లెక్కలు ఎలా రాయడవా? దొంగ బేరం ఎలాగిస్త్యడమా? ఇయ్యోతిలోపెద్ద"

"డబ్బుంటే సినిమాలు తిరగొచ్చు"

"శ్రీపల్లె మా ఊరు పంతులోకడు. పదేళ్ళకిందట మెడ్రాసు ఎల్లేడు. మరి కంటి వచ్చేడు. ముందటేడు నూస్తే పట్నంలో శవాన్ని మోస్తూ అవపడ్డాడు దగ్గరోళ్ళు ఎవరో పోనారనుకొని అప్పుడడక్కుండా మర్నాడడిగినాను. సచ్చినోడు దగ్గిరోడూ కాడు దవలోడూ కాదన్నాడు. ఆ బాబు సాపనోడు కాబట్టి శవాలు మోసుకు బతుకుతున్నాడు. నువ్వే ఆ బాబయితే ఈ పాటికి నీ శవాన్నే మోపేసుందురు."

"డబ్బుంటే ఉన్నదాంతో సంతుష్టి పడి పక్కోడి బూములకీ పెళ్ళకీ ఆశ పడకుండా హాయిగా బతకలేమంటావా?"

"అంటాను, ముమ్మాటికీ అంటాను. నీకు డబ్బుంటే దాన్ని పెంచాలని లేకపోవొచ్చు. కాని దాన్ని ఎలా నిలబెట్టుకోవాలా అనే బాద నిన్ను తినేస్తాది. కాని అది కలిపోయీ పైమొస్తే ఎలిపోద్ది. లచ్చిం తల్లిని కోకతో కొంగుకు కట్టేసే కోకిప్పుడని ఎలపోద్ది టయామొచ్చినప్పుడు. నాకేటి తెల్సు నాలుగాది వోరాల నక్కలు?"

"ఆ టయాం రాకపోతే?"

"కాని ఏదో ఒకటొస్తాది. లచ్చిందేవికి శాపముందట ఆవిడున్నకాడ సుక వుండకూడదని ఆఖరికి అయమ్మ మొగుడ్ని సూడు. పెపంచం అంతా ఆ బాబుదే అయినా సంద్రంలో మకాం ఎట్టేడు. ఎక్కడ పడుకుంటూడనుకుంటావ్? పందిరి మంచంమీదా, పట్టు పరుపు మీదా కాదు. పామ్మీద ఏటను బవించేస్తున్నాడంటావ్ ఆ బాబు. అందుకే ఆ యమ్మకి శాపమంటారు. ఆఖరికి మా నాయుడు కథలో లాగ పిల్లలేరన్న బాదేన అట్టుకుంటాది."

"ఎవరా నాయుడు? ఏంటతని కథ?"

"అదో పెద్ద స్టోరీలే. సెప్తాగాని ముందో బీడీ ముక్కిచ్చుకో. ఆతర్వాత ప్రొప్రయిటరు బాబుని మరో కాఫీ అట్టుకు రమ్మను. మాడొరే బాబు వొరసం తగ్గిందిటో. కదకేం గాని తెల్లారీ సరికి ఊరు సేరకపోతే పీకట్టుకుంటాది ప్రొప్రయిటరు తల్లి."

"వొరసం అలాగే ఉంది" అన్నాడు ఒకడు గుమ్మం దాకా వెళ్ళి.

బీడి అంటించి కాఫీ చప్పరిస్తూ మొదలుపెట్టేడు. అతను కథ.

"బాగారే. నాకిందులో తెలిసింది తక్కువ. ఇన్నది లావూను. ఎంచేతంటే నాకు, తెలిసీ సరికే కదలో వోళ్ళంతా పెద్దోళ్ళు ఐపోనారు. నా సిన్నప్పుడు అంటే పదేను రోజులకోపాలి గెడ్డం గీయించుకుండే రోజుల్లో మా ఊళ్ళో పెద్ద నాయుడుండేవాడు. ఈ రోజుల్లో లాగ తెగసేని ప్రెతీవోడు తెలగా వోడే అన్నట్టుగా. అసల్సిసలు తెలగా వోడు. ఆ బాబెంతుండీ వోడంటావే? కంచు ఇగ్రహంలా అదుగో అంతెత్తుండే వోడు. ఆ బాబు మీసాలు ఇనప మీసాల్లాగ ఇంతంతుండేవి. ఆ బాబు కొప్పు కోయిస్తే ఆరు సమాలు కట్టించుకో వచ్చు. సెవుల కమ్మలు కరిగిస్తే మూడు తులాలు మిగలాలన్న మాట. సేతుల కడియంతో మొడితే మూడు సార్లు నూనింకతాది. సిన్నప్పుడు ఏటికెళ్ళినప్పుడు తుపాకీలో గుళ్ళయిపోతే సేత్తో కొట్టి సంపీనాడట సిరతపుల్ని ఆ బాబోపాలి ముండింట్లో వణ్ణంతింటూ ఏదో కోపమొచ్చి ముండ నడుందగ్గర కోకట్టుకొని ఎడంసేత్తో ఏమును గోడకేసి కొట్టేసినాట్ట. ముండ సచ్చిసిగోడకి అప్పడంలా అంటుకు పోనాదట

ఆ బాబు ఎలాగుంటాడో సెప్పినానా ఇంకా బాబు అస్తి మాట. ఊరు పక్క ముప్పై ఊరవతల ముప్పై మొత్తం అరవై ఎకరాల మాగాణీ ఇయిగాక అంటు మామిడి తోట్లు, నిమ్మతోట్లు, 6 దొడ్లు ముప్పై గొడ్లు మూడంతస్తుల మేడ. ఈటన్నిటితోటో రాజుని తాతా అనిపిలిస్తే 'ఓయ్' అని పలికీవోడట రాజు."

"ఆ బాబు కెంతమంది పెళ్ళాలు?"

"ఇద్దరు"

"ఏం..."

పెళ్ళాలిద్దరన్నాను గాని ఆడోళ్ళు ఇద్దరన్నానా? వోరానికో కొత్త కాతా ఎడితేనేగాని ఆ బాబుకి నిద్దరట్టేది కాదట. ఆ జిల్లా హోల్ మొత్తంలో కన్నెరికాల కంట్రాక్టు ఆ బాబుదేనట

ఆ బాబుకి కోకల సరదా తరవాత కోట్లు సరదా. కోడి పుంజుల సరదా. ఆ బాబు కిర్రు సెప్పుచేసుకొని అత్తా కోడలంచు పంచి కట్టుకొని నోట్లో సుట్టబెట్టుకోని మీసం దువ్వుకుంటూ ఈదిలో నడిసెలుతూ ఉంటే ఎనకాతల ఇద్దరు నౌకిరీవోళ్ళు ఒకడు కోడిపుంజూ, ఒకడు పికిలిపిట్టా, పట్టుకు నడస్తూ ఉంటే ఇలాగెలాగుండీ వోడంటావే దర్బారు కెళుతున్న మైసూరు మారాజులాగుండీ వోడు...”

“మరాబాబు పెళ్ళాలు?”

“సెందవం బొమ్మల్లాగుండీ వోరనడం కన్నా రాతి బొమ్మల్లా గుండీ వోరనడం కరెక్టు. కుండంత కొప్పూ బానంత బొజ్జా. సెయ్యెత్తు విగ్రహం నల్లగా ఒక్కొక్కర్తి ఎలాగుండీదంటా వేటి? మలిపిని గుద్దితే మూడీళలు బం... రాలాలన్న మాట. ఆయమ... గారం ఆ బాబు నిలబడితే ... లిద్దరి మద్దెల డిల్లీ పోతులా ...డు గేదల మద్దిల “... గుండీ వో...”

“...ద్దర్నెందుకు పెళ్ళాడేడు?”

“అక్కడే ఉంది కిటికీసను. ఆ ఇద్దరూ పరాయోళ్ళకార. అప్పసెల్లెళ్లే ఆ బాబుకి మేనత్త కూతుర్లు. ఆరోజుల్లో ఈ ప్రేమలూ గట్రా ఏవుండేవిగావు. అసలు పోకుండా అంటిన సంబందాలు సేసుకోడం. ఆ తర్వాత ఎవడిష్టం వచ్చినట్టు కారుండడం. ఇదే మామూలు.

మొదట పెళ్ళయ్యాక ఆ బాబు పెళ్ళాంతో పడుకున్న రోజులు కన్నా పరాయోళ్ళతో పడుకున్న రోజులే ఎక్కువ. వంటికి నలభై ఏళ్ళొచ్చినా ఒక నలుసూ కలగలేకన్నా ఇచారం ఆ బాబుకి లేదు గాని ఆయమ్మను పట్టుకు పిడసేసీది. అటు పూరి మొదలు కొని ఇటు తిరపతివోరకూ ఆ యమ్మ మొక్కని దేవుఁడు లేడు. కాల్లు కడగని బేమ్మడు లేడు, నోచని నోము లేదు. సెయ్యని దానం లేదు. ఎన్ని సేసినా మెజ్జె పెరిగింది గాని కడుపు కాన రాలేదు. ఆ యమ్మకు నలభై దాటేసరికి దేముడ్నీ మొగుడ్నీ నమ్ముకోని నాబం లేదని గ్రహించేసి నాది ఆయమ్మ పోల్లేవో ఆయమ్మ పడ్డాది. ఆ పాపం నా నోట సెప్పించకోకు. అవ్వ! సిన్నా పెద్దా ఎక్కువా తక్కువా అన్న మాటుండేది గాదు. ఎన్ని పాపాయి పిల్లల కోసం సేసింది. రదాకే సేసిందో, పిల్ల కోసం సేసిందో నాకు తెలిదు గాని, ఆ బాబు మాత్రం ఇటొచ్చి అటొచ్చి “నీ... పిల్లలు పుట్టడం. పాండు సేనులో పంటలు పండటం ఒక్క పానే... నాను ద... చేసుకుంటాను. ఇం... ఆస్తి ఒగ్గేసి నాను సస్తే నా త... నీ బా... ...దనం ను వ్వె... తా వా... ...డతాడా? సొరగానికి నరకానికి మద్దిల తలకిందులుగా గుండి పోవాల నేను? అని రోజూ, రోజుకీ బెదిరించీ వోడట.

ఎం...తే సేం ఆయమ్మకి నలభై ఐదూ యాబయ్యీ ఆ బాబుకి అరవయ్యీ వచ్చే సరికి ఆయమ్మకి ఒక్కవయం తెలిసి పోయిందట తనకింక పిల్లలు పుట్టరని. ఇం...స్త పోకుండా నిలబెట్టుకోవా లంటే ఒక్కటే మారగం కనిపించింది ఆయమ్మకి. అంచేత ఎంటనే సవారీ బండి కట్టించుకోని ఓ పొద్దు పుట్టింటికి పోయిందట. పోయి సెల్లెల్ని పంపి ఇదిగో సెల్లా నాను సెప్పేది జాగర్తవిను. నాకంటే పెద్దదాన్ని. మలంచేత నాను సెప్పావొచ్చు. నువ్వినావొచ్చు. నీ మంచికీ, నా మంచికీ, ఒక మాట సెబుతా వినుకో.

నాకు మొగుడున్నాడు. ఆ మొగుడికి లంకంత ఇల్లు సంద్రం అంత సేను ఉంది గాని. ఎత్తుకోడానికి పిల్ల లేదు. మాం సస్తే సాకలోడు నోట్లో నీళ్ళో పొయ్యాల్సిందే గాని వేరే దిక్కులేదు.

ఇక సీకంటావా. నిలువ గుంతెదిగి నాకో అడ్డంగా అంతెదిగి నావు మన బాబు ఆస్తి తాకట్లు పోతే ... నీకు పసుపు కొమ్మకు రాదు. నువు సిన్నదానివి. నీకూ ఏవో ఆలోసెన్లుం టాయి. నీ ఉద్దేశాలకు సేనడ్డురాను, అంచేత మా నాయుడ్ని నీకు ... పుస్తి కట్టనీ. పెళ్ళయ్యాక నీసోకులు ... నువ్వు మానుకో. నాకు సేతనైన సా...మం నేను సేస్తాను, ఆడదానికి ... ళ్ళ నల్లపూసుంటే నూరు పాపాలు ... కాస్తాది. మరింకెంత కంటే ఇవర... నన్ను సెప్పమనకు. కాని ఒ... మాట. ఎలాగో ఓలాగు ఒక్క కొడుకుని మాత్రం కనీ,

అప్పుకు మొగుడు లాటిది సెల్లెలు, అంచేత అసలు ఇసయం ఇట్టే గ్రహించేసింది. ఇటుపైన కడుపులు దించుకోవాలన్న బెంగుండదు. ఈదిలో మొగుడు వుంటే సాలు పెరట్లో పాపాలు పైకి రావు. అని సెప్పి పెళ్ళి కొప్పేసుకుంది. ఆ పెళ్ళి గూడా నాను సూడ్లేదు.”

“రెండో పెళ్ళామన్నా కందా?”

“కనలేదు గాని ఆయమ్మ తప్పుకాదు. ఆయమ్మ సెయ్యాల్సిందంతా సేసింది. ఆయమ్మ ప్రతీపనికీ అప్ప అండగుండేది అయితే అప్పకీ సెల్లెలికీ బేద మేటంటే అప్ప మొదట్లో దేముడ్ని మ్మొక మనిషిని నమ్ముకుంది. సెల్లెలు తొలి కాడ్నుంచీ మనుషుల్నే నమ్ముకుంది.

ఇదిగిలాగుండగా నాయుడికి అరవై ఐదో అరవైయారో వెళ్ళిపోనాయి. పిల్లలేరన్న దిగులుతో నడుం జారొగ్గేసిన పాపానికో జబ్బుసేసి మంచం అట్టేసినాడు. ఆ బాబలాగ మంచం ఎక్కినాడో లేదో మూల మూలల్నించీ దిగేసినారు వోరసులు బొమ్మల్లాంటి పిల్లల్తో. మా కొడుకుని దత్తత సేసుకో, మా పిల్లోడ్ని సేసుకో అని ఆ బాబు పేనం గొలుక్కు తినేసినారు. ఆ బాబుక్కూడా యమలోళ్ళ నీడలు కనిపించీయో ఏటోలాంగి పోనాడు. బొందిలో పేనం ఉండగానే కొంపలో కుర్రోడు నడవాలని పట్టు పట్టినాడు. అప్పుడాయమ్మలు ఏటిసే-

రనుకున్నావే? ఊళ్ళోళ్ళు చేటే ఈగల్లాగ ఈ వోరసులు ఊరుకోం నాయుడ్ని పట్నం తీసుకు పోయి అక్కడ పెద్ద డాక్టర్ల సేతుల్లో ఎట్టేరు. ఆ డాక్టర్ల మందులుకో ఈ యమ్మల నాటుమందులకో ఆ ప్రోత్స్యాహంతో తెల్దుగాని ఆ బాబు బైటపడి బట్ట గట్టినాడు. మళ్ళీ ఊరొచ్చీలోగానే ఆ పట్నంలోనే ఆ బాబుకి నారిపోసినారారా తల్లులు నీకేటి తక్కువ దత్తత తీసుకో దానికి. దిమ్మిస ముక్కల్లా పున్నావు. ఓ జబ్బు సేస్తే సచ్చిపోయి ట్టేసాక? ఇప్పటికీ మవోస్టి గుద్దు గుద్దితే ఈశ్వరుడైనా మాకు కళ్ళా మూసీ తెలసిందే. ఈ జిల్లాలో మూతి మీసం వొచ్చిన ఏ మొగాడ్నైనా నీతో తాగమను తినమను సూద్దాం. నీ సత్తువ నీకు తెల్దు మాకు తెల్సు. మనకి పిల్లల్లేరంటే ఆదోసంమాది కావి తప్పు నీదికాదు. మూడ్నెల్లు టయామియ్యి. వచ్చిన వోరసుక్ని ఈపిమీద గుద్ది పంపించి. నీకో ముత్యంలాంటి కుంటిని తెచ్చి పెళ్ళి జేస్తాం. ఒక సంవత్సరం టయామియ్యి ఆ గుంటకి. అప్పటికీ ఆది కనకపోతే నీ ఇష్టం నీ ఆస్తికి దత్తతే సేసుకుంటావో నానాతే సేసుకుంటావో. నీకద్దొస్తే కొప్పులు కోసి ఈడిలోకి ఈడిసీ మమ్మల్ని' అని నచ్చ జెప్పారు.

మావోడికి మళ్ళీ పెళ్ళంటే మతిపోనాది. కంపాలి సెవం లాగ తలపాగా ఎట్టుకొని తయారైపోనాడు సెయ్యమని.

ఆ యమ్మలు మూడ్నెల్లు టయామడిగినారా. మూడోనెల పెళ్ళిగాని ... లో పట్టుకొచ్చినారు వ... న్ని సికాకోళం అవతల్నుంచి ... లేవని బేమ్మడేడిసినా. బెదిరించి పెట్టించినారో మూర్తం. అదిగో నానె ళ్ళింట పెళ్ళికే సేతికి ఎదికలు ఇరుసుకొని కట్టేట్టినారా పెళ్ళికి అనకాపల్లి స్వరుకు పనికిరాదని బెజవాడనుంచి తెప్పించినారు భోగం మేళం. పెళ్ళినాడు ఊళ్ళో ఎవళనీ పొయిలో నిప్పెసుకోనివ్వలేదు. సెరుకు పెనాలతో తెప్పించినారు సారా. తొలిపాలి నేను రుసి సూసింది ఆ పెళ్ళిలోనే.

రేత్తిరి మూర్తం. పెళ్ళి పందిరి కిటకిట లాడు పోనాది. ఆ పెళ్ళికే మావూరు తొలిపాలి గ్యాస్ లైట్లు తెప్పిస్తా.

ఇక పెళ్ళి కొడుకూ పెళ్ళి కూతురూ అంటావా. నల్ల మందు అలవాటైందేమో పీట మీంద కూసున్న నాయుడు పీట మీదే తూలుతున్నాడు. సిన్నప్పుడు తిరిగిన తిరుగుళ్ళకి మనిషి ఊరిపోయి ఉబ్బిన శవం లాగున్నాడు.

ఇక పెళ్ళి కూతురంటావా. వయసులోనే నాయుడు పెద్దా ఆమె సిన్నా. మనిషి మాత్తరం ఆతనంతా ఉంది. ముక్కు నోరంతా ఉంది ఎడల్పు.కినట్టు కోకా. జరీ రవికా తొడుక్కొని ఇంతింత జెబ్బలుతో నల్లగా ఇలా గెలాగుందంటే...మన ఊరవతల అమ్మోరు పట్టుకొక కట్టుకొని నడిచొచ్చేసి పీట మీద కూకుంటే ఎలాగుంటాది. అదిగలాగుంది. ఆయమ్మ పీట మీద కూకుంటే కడుపు బేమ్మడి ఒళ్ళో ఉంది. నాయుడికి ఆడ ఏసం ఏసినా ఆయమ్మ కంటే బాగుంటాడు.

ఇలాగ తిన్న పెళ్ళి బూర్లు అరిగేయో లేదో అలా అ మూడో పెళ్ళానికి కడుపన్నారు. రెండో నెల్నే గాజులెట్టించేసినారు మాకిదే ఆచారం అంటూ పెళ్ళయిన మూడ్నెల్లకి పురిటి కొచ్చేసినట్లయి పోనాది ఆ మనిషి. ఈ ప్రతాపమంతా తనదే అయినట్టు నాయుడు దర్జాగా తరిగీవోడు. అడగనోడిదే పాపం. అందరికీ సెప్పేవోడు తన పెళ్ళానికి కడుపని... బాబురే వోరసం తగ్గిపట్టుంది సూడు... లేవడానికి నాకు కళ్ళు పట్టేసినాయి. అని ఆగేడు బీడి అంటిస్తూ.

"కద కాసి తర్వాత చూద్దాం" అన్నాడొకడు.

"కడకేటుందిరా ఎపేనాది మరో, నెల పోనాక ఆయమ్మ కడుపు పోనాది. ఏతాం కాడ. ఉన్న నాయుడు ఈ మాటినగానే కళ్ళుతిరిగి ఇరసి బడిపోయి నూలలో పడి సచ్చేసినాడు. ఏ బరంపురం నుంజో వోరసుణ్ణంటూ ఎవుడో వచ్చి ముగ్గురు ముండలకీ మనోవర్తి పారేసి_అదిగో నాను సెప్పేనా వోరసం పోనాదని లారీలు సార్టయి పోనాయి నెగండి_మనోవర్తి మూడ్డబ్బులు పారేసి ఆస్తంతా పట్టుకు పోయేడు అంటూ లేచి పోయేడు అతను. *

---

● ఎప్పుడూ నాటకాల చూడని ఓ గాజుల శెట్టిగారు పెళ్లాం బలవంతంమీద 'ద్రౌపది వస్త్రాపహరణం' నాటకానికి వెళ్ళాడు. 'వస్త్రాపహరణం' సీను చాలా రమ్యంగా, రసవత్తరంగా జరుగుతూంది. ద్రౌపది శోక కంఠంతో కృష్ణ పరమాత్ముని గూర్చి పాడుతుంది. దొంతరలుగా కట్టుకున్న చీరెలు ఒక్కొక్కటే వూడిపోతున్నాయి, గాజుల శెట్టి చిత్రంగా చూస్తున్నాడు. ప్రేక్షకుల్లోంచి 'వన్స్ మోర్...వన్స్ మోర్' అంటూ అరవడం ప్రారంభమయింది. అది 'చీరెలో...చీరెలో' అని వినిపించిందనికి, ఇక్కడ చీరెల అమ్మకం కూడా వుందనుకున్నాడు. ఇంకా సేపట్లో ద్రౌపది కొనబోతూందని వూహించుకున్నాడు అప్పుడే ద్రౌపది పాత్రధారిణి చేతి గాజులు పగిలిపోయాయి, వెంటనే 'గాజులో...గాజులో ..' అని బిగ్గరగా కేకపెట్టాడు గాజుల శెట్టివారు.

—అనుపమ

